
# ఫిక్సింగ్



ఎమ్బీయస్ ప్రసాద్

**“నీకో రహస్యం చెప్పనా? ఇవాళ రేసుల్లో ఏ గుర్రం ఫస్టు వస్తుందో నాకు తెలుస్తుంది!” అన్నాడు మురళి బార్ కౌంటర్ మీద నుండి వంగుతూ.**

కౌంటర్ వెనకాల కాక్‌టైల్ కలుపుతున్న బార్ యజమాని మనోహర్రావు మొహం చిట్లించాడు. “నువ్వూ, నీ గుర్రాలూ! ఆ పిచ్చి వదిలితే తప్ప నువ్వు బాగుపడవ్.” అన్నాడు.

“వదిలిపోతుంది. ఇవాళే లాస్టు ఛాన్స్. ఇకముందు ఆడితే ఒట్టు. మళ్లీ రేసుల మాటెత్తితే చెప్పుచ్చుకుని కొట్టండి. ఇవాళ మాత్రం సాయం చెయ్యండి. కాస్త పెట్టుబడి పెట్టండి.” అన్నాడు మురళి బతిమాలుతూ.

“ఈ మాట పదిసార్లు విన్నాను ఇప్పటికే. చక్కగా స్వంత ఆటో నడుపుకుంటూ పదిరాళ్లు వెనకేసుకునేవాడివి. ఈ రంధిలో పడి అంతా పోగొట్టుకున్నావ్. నువ్వు చెడడమే కాదు, నిన్ను నమ్ముకున్నవాళ్లను కూడా ముంచుతున్నావ్. రెండురోజుల క్రితమే చంద్రకళ వచ్చింది మా ఇంటికి. ఇంట్లో ఒత్తిడి తెస్తున్నారట. వేరేవాళ్లని పెళ్లి చేసుకోమని. 'నువ్వైనా చెప్పు బాబాయ్ మురళికి' ఇంటూ ఒకటే ఏడుపు....”

మురళి ఏదో సమాధానం చెప్పబోయేంతలో ఎవడో కస్టమర్ వచ్చాడు....విస్కీ టేబుల్ వద్దకు పంపమంటూ. అతను వెళ్లేదాకా ఆగి మురళి మళ్లీ మొదలెట్టాడు, “నాకు తెలుసు అంకుల్! నే చేసిన ఎక్స్‌పెరిమెంట్ దెబ్బతిందని. అందుకే ఇవాళ అటో, ఇటో తేల్చేద్దామనుకున్నాను. అటైనా, ఇటైనా రేసుల జోలికి పోయేది ఎలాగూ లేదు. జస్ట్ కాస్త గడించుకుని బయటపడడమా?”...,లేదా పూర్తిగా పోగొట్టుకుని వెళ్లడమా? అదొక్కటే సమస్య. రేపట్నుంచి ఎలాగూ ఆటో

నడుపుకోక తప్పదు. లాస్ట్‌ఛాన్స్‌గా ఇవాళ..."

"ఆ నడుపుకోవడం ఇవాల్టినుండే ఎందుకు మొదలుపెట్టకూడదు? పెద్ద మేధావినంటూ రేసుల్లోకి దిగేవు. నీ వంశం, వంగడం సరిగ్గా తెలుసుకోకపోయినా గుర్రాల పుట్టుపూర్వోత్తరాలు, తండ్రెవరు, తాతెవరు, బరువెంత, ఎత్తెంత అన్నీ బట్టీపట్టావ్. ఏవేవో లెక్కలేసావు. ఏమయింది? ఉన్నదంతా ఊడ్చుకుపోయింది. ఆటో మీద తీసుకున్న బాంక్‌లోను ఏడాదిలో తీర్చేసావంటే ఎంతో సంతోషించినవాళ్లం ఇప్పుడు బాధపడుతున్నాం. ఆ ఆటోను ఏభైవేలకు తాకట్టు పెట్టి గుర్రప్పందాలలో పెట్టావు. డబ్బూ పోయింది. ఆటోనూ పోయింది. నీకు బుర్రలేదని తేలిపోయింది." విసుక్కున్నాడు మురళి శ్రేయోభిలాషి మనోహర్రావు.

"ఆ మాట నేనొప్పుకోను. సైన్సు గ్రాడ్యుయేట్‌ని. ఏదైనా సైంటిఫిక్‌గా ఆలోచించి చేయడం నా అలవాటు. నాకు రేసులాడడం నేర్పించిన పెద్దమనిషి జీనియస్. ఆయనో సారి రేసుకోర్సుకి వెళ్లడానికి నా ఆటో ఎక్కాడు. ప్రధానమంత్రి వస్తున్నాడని దారిలో అరగంట సేపు ఆగిపోవాల్సి వచ్చింది. ఆయనకు నా మీద అభిమానం పుట్టి గుర్రప్పందాలు ఎలా ఆడాలో ఆ టెక్నిక్ అంతా చెప్పేడు. దాని ప్రకారం పందెం కాస్తే కాస్త కలిసివచ్చింది కూడా. చేసేదేదో ఫుల్ స్కేల్లో చేస్తే డబ్బు గడించి చంద్రకళను పెళ్లి చేసుకోవచ్చు కదాని..."

"...నీకు ఇంకా బుద్ధి రాలేదు, మురళీ! అక్కడ అంత సైంటిఫిక్‌గా ఏడిస్తే నీకు డబ్బెందుకు రాలేదుట? వాటి వెనక్కాల వంద మతలబులుంటాయి. నీలాటి వాళ్లు బలయిపోతారు. అక్కడ డబ్బు పోగొట్టుకోవడం, నా బార్‌కొచ్చి పీకలదాకా తాగడం. వాళ్లు తిట్టుకునేదాని బట్టి అక్కడేం జరిగిందో నాకు తెలుస్తుంది. చదువుకున్నవాడివి. అయినా నీకు అర్థం కావడం లేదు..."

"...అర్థం కాక కాదు. అయినా నాకు ఆ మార్గాన పోవటం ఇష్టం లేదు. నా స్వయంకృషి మీద నమ్మకంతోనే ఉద్యోగం గురించి పాకులాడకుండా ఆటో నడుపుకున్నాను. బ్యాంక్‌లోను అతి త్వరగా తీర్చేసాను. ఇది కూడా ఓ బిజనెస్‌లాగానే చూస్తున్నాను తప్ప వ్యసనంలా కాదు. బిజినెస్‌లాగానే కొన్నిసార్లు గెలిచాను. కొన్ని సార్లు పోగొట్టుకున్నాను. మొత్తం మీద ఇప్పటిదాకా నష్టమే ఎక్కువ వచ్చినా అదృష్టం మీద నమ్మకం వదులుకోలేదు. అందుకే వీరయ్య ఎన్ని సార్లు టిప్స్ చెప్పినా...."

"...వీరయ్య ఎవరు?" అడిగేడు మనోహర్రావు.

"రేసు గుర్రాలు మాలిష్ చేసే అతను. కాంటిన్లో కలిసేడోసారి. మా ఊరివాడే. నన్ను చూసి, మాటా అదీ విని, సంగతులు కనుక్కున్నాడు. నేనంటే అభిమానం. ఇప్పటికి మూడుసార్లు ముందుగానే చెప్పాడు.... ఏ గుర్రం నెగ్గబోతుందో..."

"...అలాగే నెగ్గాయా?" వెక్కిరింతగా అడిగేడు మనోహర్రావు, "మరి నీకు డబ్బు రాలేదెందుకో!?"

మురళికి మండింది. "ఎందుకంటే అతను చెప్పినట్టు నేను కాయలేదు కనుక. 'నాకు ఇన్‌సైడ్ ఇన్‌ఫర్మేషన్ అప్పుడప్పుడు తెలుస్తుంది' అంటూ అతను చెప్పడం, 'ఛ, ఇలాటి అడ్డదార్లు పట్టకుండా స్వంత తెలివితేటలతో ఆలోచించి వ్యాపారం చేయాల'ని నేను అనుకోవడం ఇలా జరిగింది కాబట్టి! తర్వాత చూస్తే అతను చెప్పిన గుర్రాలు వచ్చాయి..."

మనోహర్రావుకి విషయం అర్థమయింది. "అంటే నీకు ఇవాళ తెలిసిన రహస్యం వీరయ్య చెప్పినదేనన్నమాట! అతనికి మళ్లీ నీ మీద జాలి కలిగిందా?"

మురళి కోపాన్ని అణుచుకుంటూ సమాధానం చెప్పాడు తనకు పెట్టుబడి పెట్టగలిగేది మనోహర్రావు ఒక్కడే! అతనితో పోట్లాట పెట్టుకుని లాభం లేదు అనుకుంటూ.... "అతనూ మీలాగా నా వెల్‌విషరే...అతని మాట వినకుండా ఆడి డబ్బు పోగొట్టుకున్నప్పుడల్లా బాధపడేవాడు, 'చెపితే వినకపోతివి కదా' అని. గుర్రాలాట మానేయమనే చెప్తుంటాడు. నా ఆటో తాకట్టు విడిపించుకోవడానికి రేపే గడువు. లేకపోతే ఆటో గురించి మర్చిపోవాల్సిందే! ఆఖరిసారిగా ఇవాళ ఆడతానని చెప్పినప్పుడు 'సరే అయితే ఆటకు అరగంట ముందు నా దగ్గరకి రా. ఏది నెగ్గుతుం దనుకుంటున్నారో తెలుసుకుని చెప్తాను' అని చెప్పాడు. అక్కణ్నుంచి మీ దగ్గరకి వచ్చాను. చేతిలో చిల్లిగవ్వ లేదు. మీరు పెట్టుబడి పెడితే వెళ్లి అతన్నడిగి, ఆ ప్రకారం ఆడి వచ్చి మీ వాటా మీకు ఇచ్చేస్తాను. ఇక ఎప్పటికీ రేసులాడను. అక్కడ ఇలా ఫిక్సింగ్‌లు జరుగుతూంటే, నా బోటి తెలివైనవాడికి ఏం పని? నమ్మితే నమ్మండి. డబ్బు ఇవ్వండి. లేదా..."అంటూ ఆపేసాడు.

మనోహర్రావు కరగలేదు. 'నేను ఇప్పటిదాకా జంతువుల మీద పెట్టుబడి పెట్టలేదు. ఇకపై పెట్టను'.అనేశాడు.

మురళికి ఒళ్లు మండింది. ఇంక కొన్ని గంటల్లో రేసు ప్రారంభం కాబోతోంది. అంతలావు రహస్యం తెలిసినా దాన్ని ఉపయోగించుకోలేని తన అసమర్థతపై కోపం వచ్చింది. అరువైనా ఇమ్మని మనోహర్రావును బతిమాలుకొని, రెండు బాటిల్స్ బియర్ తీసుకుని, ఓ టేబుల్ వద్దకు పోయి కూచున్నాడు, తన నిస్సహాయతను నిందించుకుంటూ.

## పాపం రోజా!

హీరోయిన్‌గా మంచిపేరు తెచ్చుకున్న రోజాకు ఎందుకోగాని, నిర్మాతగా కలిసిరాలేదు. మొదట్లో సెల్వమణి దర్శకత్వంలో 'సమరం' ప్రారంభించింది. ముహూర్తం బాగాలేదో ఏమో, రోజాకు ఆక్సిడెంటై, ఆమె ఇతరచిత్రాల విడుదలలో కూడా జాప్యం జరిగింది. పైగా ఆశించినట్లుగా 'సమరం' విజయం సాధించలేదు. తరువాత రోజా తీసిన 'లాఠీఛార్జి' నటిగా ఆమెకు మంచిపేరు సంపాదించిపెట్టిందే కాని, ఆర్థికంగా లాభం తేలేకపోయింది. మళ్లీ చాలాకాలం తరువాత ఇప్పుడు 'దుర్గ' చిత్రం కూడా ఆవరేజ్‌గా ఆడి రోజా ఆశలమీద నీళ్లు చల్లింది. ఇక ఇప్పట్లో రోజా చిత్రనిర్మాణం తలపెట్టదేమో!

ఎన్.



ఓ అరగంట గడిచింది. మురళీకి అదోలా ఉంది. కనబడ్డ ప్రతీ వాడి దగ్గరకి వెళ్లి 'నీకు తెలుసా, నాకో రహస్యం తెలుసు' అని ఎలుగెత్తి చాటాలనిపించింది. ఆ సమయంలోనే వీరూ వచ్చాడు అతని దగ్గరకి. వచ్చి జబర్దస్తీగా కూచుంటూ, "మనోహర్రావుకి ఏదో చెప్పావట?" అన్నాడు ఉపోద్ఘాతం లేకుండా.

ఆ ఏరియాలో పేరుకెక్కిన దాదా జగ్గూ కుడిభుజంగా వీరూకి ఆ మాత్రం పొగరు ఉండడం సహజమే. కానీ కాస్త మత్తు తలకెక్కిందేమో మురళి అవన్నీ ఖాతరు చేసే స్థితిలో లేడు.

"ఏం చెప్తే నీకేంట్రా?"అనేశాడు.

వీరూ కార్యసాధకుడు. కోపాన్ని కంట్రోల్ చేసుకుంటూ, "జగ్గూ కనుక్కోమన్నాడు. తను రేసుల్లో కాస్తాడట" అన్నాడు. జగ్గూ అనగానే మురళి వణుకుతాడని అంచనా వేస్తూ.

కానీ అంచనా తప్పింది. మురళి వణకలేదు. ఆ రోజు అతడిని ఒక వింత ఆవేశం లోబరుచుకుంది. జగ్గూకాదు, వాడి బాబు వచ్చినా నోరు విప్పనని ఖరాఖండీగా చెప్పాడు. చివరికి జగ్గూ కదిలిరావలసి వచ్చింది. బారు వెనకాల గదిలో విడిగా కూచున్నాడు. ఎంత వత్తిడి చేసినా మురళి చెప్పలేదు. నేనెందుకు చెప్పాలి? అంటూ అడ్డం తిరుక్కున్నాడు. చివరకి మనోహర్రావుని పిలిపించాడు జగ్గూ. జగ్గూతో పోట్లాట పెట్టుకుని ఆ ఏరియాలో బారు నడపలేడెవడూ.

మనోహర్రావు, "మురళీ, నా మాట విను. రేసులకు టైమయిపోతోంది. వీళ్లూ నీతో బాటు రేసుకోర్సుకు వస్తారు. వీరయ్య దగ్గరకి మాత్రం నువ్వొక్కడివే వెళ్లు. అందరూ వెళితే అతను భయపడి చెప్పడు. అతడేం చెప్తాడో విని వచ్చి వీళ్లకి చెప్పేయి. అంతే! దానికి గాను నీకో ఐదువేలిస్తారు...." అంటూ జగ్గూ కేసి చూసాడు.

గత్యంతరం లేదని గ్రహించేడేమో జగ్గూ సరేనని తల ఊపాడు. "...అది బుద్ధిగా పట్టుకొచ్చేసి మార్వాడీ కిచ్చేయ్. తాకట్టు వాకట్టు కాకుండా ఉంటుంది. నేనూ చెబుతాను. కావాలంటే తక్కినదానికి హామీగా నిలబడతాను." అంటూ ముగించాడు మనోహర్రావు.

ఎట్టకేలకు మురళి కరిగేడు. తన ఆటో మళ్లీ తనకు దక్కుతుందన్న ఆశ అతన్ని ఊరించింది.

జగ్గూ, వీరూ, ఇంకో ముగ్గురూ వెంటరాగా రేసుకోర్సుకి చేరాడు. రేసులు ప్రారంభమవడానికి అరగంటకు ముందు వీరయ్యను కలవడం, అతను 'బ్లూ మెడోస్' నెగ్గుతుందంటున్నారని చెప్పగా వచ్చి అది జగ్గూకి చెప్పడం జరిగింది.

జగ్గూ కూడా పెద్దమనిషి తరహాగా ఐదువేలూ మురళీ చేతిలో పెట్టేశాడు. అది జేబులో పెట్టుకుని ఇంటిముఖం పట్టి బస్టాండుకి వచ్చి నిలబడ్డాడు మురళి.

బస్సు రావడం ఆలస్యం కావడంతో వచ్చింది ఇబ్బంది. మురళీలోని గేంబ్లర్, మేధావి ఇద్దరూ తలలెత్తారు. 'ఇన్నిసార్లు పోగొట్టుకోవడం జరిగింది. గెలిచే అవకాశం వచ్చినప్పుడు మైదానం విడిచి పారిపోవటం ఏమిటి? 'బ్లూ మెడోస్' మీద కాసేయ్!' అన్నాడు గేంబ్లర్. 'ఛీ, ఇప్పటిదాకా ఇటువంటి ఫిక్సింగ్ సమాచారం మీద ఆధారపడకుండా ఉండి, ఇప్పుడు మాత్రం దానికి లొంగడం ఏమిటి? మళ్లీ దిగనే కూడదు. దిగినా స్వంత తెలివితేటలుపయోగించి ఎంపిక చేసిన 'లిటిల్ జానీ' మీద కాయాలి కానీ 'బ్లూ మెడోస్' మీద కాదు." అంటాడు మేధావి.

ఆ పోరాటంలో ఫైనల్‌గా ఓడిపోయాడు మురళి. గేంబ్లర్ చెప్పినట్టు మళ్లీ ఆడేడు. మేధావి చెప్పినట్టు లిటిల్‌జానీ మీద కాసేడు. రేసుకోర్సులో టిక్కెట్టు కొంటుండగా జగ్గూ అనుచరుడు కాకా చూసి కళ్లెగరేసాడు కూడా. తలదించుకున్నాడు మురళి.

కాస్సేపటికే పందెం మొదలయింది. 'బ్లూ మెడోస్' పరిగెట్టడం ఆరంభించింది. వేగంగా తక్కినవాటినన్నిటినీ దాటుకుంటూ వెళ్లిపోతూ ఉంటే మురళీ బాధపడడం మొదలుపెట్టాడు. అతనిలోని మేధావి తలవంచుకున్నాడు. తెచ్చిపెట్టినది ఏదీ లేకపోగా ఉన్న ఐదువేలూ, తద్వారా తాకట్టులోని ఆటో పోగొట్టినందుకు. అంతలో జరిగింది ఓ విచిత్రం!

వేగంగా పరిగెడుతున్న బ్లూ మెడోస్ జాకీ పక్కకు తల తిప్పిచూశాడు. ఏ సంకేతం అందిందో ఏమో, సడన్‌గా స్పీడు తగ్గిపోయింది. చివరికి వచ్చేసరికి బ్లూ మెడోస్ వెనకబడిపోయింది. లిటిల్ జానీ ఫస్ట్ వచ్చింది.

గెలిచిన మొత్తం ఏభైవేల రూపాయలు తీసుకుంటూ ఉండగా మురళి భుజం మీద చెయ్యిపడింది. తిరిగిచూస్తే కాకా! "నువ్వు దేనిమీద కాసేవ్, బ్రదర్?" అన్నాడు కాకా కరుగ్గా.

"నీకెందుకు?" అన్నాడు మురళి విసురుగా.

"నాకెందుకు, జగ్గూకి కావాలిగానీ..."అంటూ అతని మణికట్టు పట్టుకున్నాడు గట్టిగా. ఆ పట్టిన పట్టు రేసుకోర్సుకి ఫర్లాంగు దూరంలో ఉన్న మైదానం వచ్చేదాకా వదల్లేదు. అప్పటికే జగ్గూ అక్కడికి చేరాడు.

మురళీని చూస్తూనే విరుచుకుపడ్డాడు. "కావాలని తప్పుడు సమాచారం చెప్తావా?" అంటూ ఒక్క గుద్దు గుద్దాడు మొహం మీద. దెబ్బకి కిందపడ్డాడు మురళి. అతను లేచేలోపునే కాకా

## ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నారట!

ఓ సారి గ్లామర్ ప్రపంచంలో వుండటానికి అలవాటు పడినవారు తరువాత దానికి దూరంగా, ఒంటరిగా జీవించాలంటే చాలా కష్టం. చాలామంది తారామణులు పెళ్లి చేసుకుని కొంతకాలంపాటు సినీరంగానికి దూరమైనా, అటుతరువాత ఏ కారణాలైతేనేమి, మళ్లీ సినీరంగానికే తిరిగొస్తున్నారు. వివాహం చేసుకుని సినీరంగాన్నుంచి దూరంగా వెళ్లిన తారలు రాధిక, ప్రభ, కవిత, జయలలిత, వారి భర్తలనుంచి విడాకులు తీసుకుని మళఅలీ గ్లామర్ ప్రపంచంలోకి అడుగుపెట్టారు. భానుప్రియ కుడా కొంతకాలం నటజీవితానికి స్వస్తి చెప్పినా మళఅలీ నటన ప్రారంభించారు. అందరూ చెప్పేది ఒకటే మాట"పెళ్లి చేసుకుని చాలా పొరపాటు చేశాము"అని! మరిప్పుడు తమకొచ్చే అక్కల, వదినెలు, పిన్ని పాత్రల్లో అడ్జస్టు అవుతారో లేదో!

ఎస్.



అతని గుండెల మీద కూచుని గుద్దుల వర్షం కురిపించాడు. శరీరంలో బలమంతా కూడదీసుకుని మురళి అతన్ని పడదోసి, లేచి నిలబడ్డాడు. "జగ్గూ! కావాలంటే వీరయ్య నడుగుదాం రా! అతనేం చెప్పాడో కనుక్కో." అన్నాడు.

మురళీ పౌరుషంగా చూసేసరికి జగ్గూ కాస్త జంకాడు. "ఒరేయ్ కాకా! నువ్వెళ్లి వీరయ్యను అడిగిరా! అలాగే వీరూ ఎక్కడికి పోయాడో కూడా చూడు. కనబడకుండా పోయాడు." అంటూ ఆర్డరేసాడు. కాకా పరుగులు పెడుతూ వెళ్లిన తర్వాత మురళీకేసి తిరిగాడు. "నువ్వు చెప్పేది నిజమయితే మరి నువ్వు ఇంకో గుర్రం మీద కాసేవేం?" అని అడిగాడు తీవ్రంగా.

"ముందు మీ వాళ్లిద్దర్నీ నన్ను వదలమను." అన్నాడు మురళి విదిలించుకుంటూ. జగ్గూకి కోపం ముంచుకొచ్చింది. "ఆ పొగరేంట్రా నా కొడకా!" అంటూ గడ్డం కింద బలంగా గుద్దాడు. మురళి పళ్లు విరిగి నోట్లోంచి రక్తం కారి, చుక్కలుగా చొక్కా మీద పడింది. కళ్లవెంట నీళ్లు కారాయి.

"అమ్మతోడు, వీరయ్య చెప్పినదే మీకు చెప్పాను. నేను స్వయంగా ఆలోచించి అనుకున్న దానిమీద కాసేను. నేనెప్పుడూ అదే చేస్తాను. కావాలంటే మనోహర్రావు గార్నడుగు...."అన్నాడు ఏడుస్తూ.

"నెగ్గే గుర్రమేదో తెలిసి కూడా వేరే దాని మీద కాసేవాడుంటాడా? అంత రిస్కు తీసుకునే వాడున్నాడని నువ్వు చెప్పడం, నేను నమ్మడం...ఆగు. కాకాగాడు వచ్చి చెప్పనీ, అప్పుడు చెప్తాను నీ పని. ఒరేయ్, మీరు గట్టిగా పట్టుకోండర్రా" అని ఆర్డరేసాడు మురళి చెరో రెక్కా పట్టుకున్న తన అనుచరులను.

కాకా తిరిగివచ్చాడు. వీరయ్య ఎక్కడా కనబడలేదట. ఒంట్లో బాగుండకపోతే హాస్పటల్‌కి తీసుకుపోయారని ఎవడో అన్నాట్ట.

"నేను మాట్లాడినప్పుడు బాగానే ఉన్నాడే!" అన్నాడు మురళి తెల్లబోతూ.

"దొంగనాయాలా! అసలు నువ్వు వాణ్ని చూసావో, కలిసి మాట్లాడేవో, లేకపోతే ఉత్తుత్తి కబుర్లు చెబుతున్నావో! నేనెలా కనబడుతున్నాన్రా?! బఫూన్‌లా ఉన్నానా, ఆటలు పట్టిస్తావురా...లక్ష రూపాయలు నష్టపరుస్తావురా.." అంటూ విరుచుకుపడ్డాడు జగ్గూ.

ఎడతెరిపిలేకుండా అతను కొట్టిన దెబ్బలకి సొమ్మసిల్లి పడిపోయాడు మురళి. అయినా జగ్గూ కొడుతూనే ఉన్నాడు, వీరు వచ్చి ఆపేదాకా.

"వదిలేయ్ గురూ, వీడిదేం తప్పులేదులే. నేను వెళ్లి కనుక్కొచ్చాను." అన్నాడు వీరూ.

"అప్పటిదాకా పరిగెట్టిన గుర్రం మధ్యలో చప్పబడిపోయేసరికి నాకు అనుమానం వచ్చింది. వెళ్లి వాకబు చేశా. తెలిసినవాడొకడు కనబడ్డాడు. ఫిక్సింగ్ జరిగినమాట నిజమేట. బ్లూ మెడోస్ నెగ్గాల్సిందేనట. కానీ ఇలా ఫిక్సింగులవుతున్నాయని ఫిర్యాదు రావడంతో ఎంక్వైరీకి కొంతమంది వచ్చారట ఇవాళ రేసులకి. ఆ విషయం జాకీకి సిగ్నలిచ్చి చెప్పారట బ్రోకర్లు. అందుకనే వాడు మధ్యలో జోరు తగ్గించేసాడు."

"ఆ ముక్క వచ్చి చెప్పవచ్చుగా..." అన్నాడు జగ్గూ విసుక్కుంటూ.

"చెబ్దామనే అనుకున్నాను. కానీ ఏంబులెన్సు ఒకటి వచ్చి ట్రాఫిక్ ఆపేసింది. స్టాఫ్‌లో వీరయ్య అనే అతనికి హార్ట్ ఎటాక్ వచ్చిందట. ముసలాడు...పాపం భార్య ఆపరేషనుకని దాచుకున్న డబ్బంతా ఈ బ్లూ మెడోస్ మీద పెట్టేశాడట. అది ఓడిపోవడంతో ఎటాక్ వచ్చేసింది. ఏంబులెన్సులో హాస్పటల్‌కి పంపించారు. మన మురళీకి చెప్పిన వీరయ్యా, అతనూ ఒకడేనేమో!"

అంతా విని జగ్గూ శాంతించాడు. "ఓహో, అయితే ఈ నాకొడుకు చెప్పేది నిజమేనన్నమాట. మరి వెంటనే వచ్చి సంగతి చెప్పకుండా ఎక్కడ తిరుగుతున్నావ్?" అని మండిపడ్డాడు.

వీరూకి కోపం వచ్చింది. "మీరు ఇక్కడ ఉన్నారని నాకేం తెలుసు? వెతుక్కుంటూ వచ్చేసరికి లేటయ్యింది." అన్నాడు చికాకు దాచుకుంటూ.

"సరే, వీడి మొహం మీద సోడా నీళ్లు పోసి, ఇంటికి పొమ్మనమను." అంటూ అనుచరులకు ఆర్డరేసి జగ్గూ వెనుదిరగబోయాడు. అంతలోనే కాకా కేకతో ఆగిపోయాడు.

"అన్నా! వీడు లేవటం లేదు. చచ్చిపోయినట్టున్నాడు."

మురళి చచ్చిపోయాడని తేల్చుకోవడానికి ఐదు నిమిషాలు పట్టింది. జగ్గూ బుర్ర చురుగ్గా పనిచేసింది. "వాడి జేబులో ఏభైవేలు తీసేసుకుందాం. డబ్బు గురించి ఎవరో హత్య చేసేరని అనుకుంటారు పోలీసులు. అనుమానం మన మీదకు రాదు." అన్నాడు నుదుటి మీది చెమట తుడుచుకుంటూ.

రెండు నిమిషాల తర్వాత ఆ మైదానంలో మురళీ శవం తప్ప మరేమీ లేదు!

## ఫేస్‌వాల్యూ ఇంకా వుందట!

సాధారణంగా నటులు కూడా అప్పుడప్పుడూ ఆడవేషాలేస్తుంటారు. నేడు అగ్రస్థానంలో వున్న నటులందరూ కూడా అలా చేసినవారే. ఇప్పుడు ఆడవేషం వేసింది బాబూమోహన్. "నాకున్న అందవికారమే నన్ను సినీరంగంలో నిలబెట్టింది. దేవుడిచ్చిన ఇలాంటి ఫేసును కూడా తెలుగు జనం పక్షపాతం లేకుండా అభిమానిస్తున్నారంటే అది నా అదృష్టమే కదా! ఇంతకన్నా నాకేం కావాలి?" అంటారు బాబూమోహన్. ఆడవేషం వేయాలంటే తాము జనాన్ని ఒప్పించగలమో, లేమోనని ఆలోచించాల్సివుంటుంది. 'జై బజరంగభళి'లో బాబూమోహన్‌ను ఆడవేషంలో చూడాలని దర్శకుడు అనుకుని వేయమన్నారట. "భయపెట్టే వికృతస్వరూపం నాది కాదనీ, నాకింకా ఫేస్ వాల్యూ వుందనీ అనిపించిందన్నా!" అంటున్నారు బాబూమోహన్. మరంతే కదా!

ఎస్.

